**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ శ్రీ న్యాయమూర్తి జి.శ్యామ్ ప్రసాద్**

**సి.ఎం.ఎ నెం.460/2016**

**తేదీ.02.09. 2016**

**తీర్పు:(తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి)**

కృష్ణా జిల్లా, నూజివీడు,XV అదనపు జిల్లా న్యాయమూర్తి ఓ.ఎస్.నెం.57/2015లోని ఐ.ఏ.నెం.9/2016లో తేది.29-04-2016 నాటి ఉత్తర్వు నుండి ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు వెలువడుచున్నది.

2. ఇరువురు కక్షిదారుల విద్యావంతులైన న్యాయవాదుల సమ్మతిపై మధ్యంతర దశలో, అప్పీలు వినుటకు మరియు పరిష్కరించుటకు తీసుకొనబడినది.

3. అప్పీలుదారుని తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.ఎం.ఆర్.ఎల్. నరసింహారావు మరియు ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ మాధవ రావు అంబడిపూడిల వాదనలు మేము వినినాము.

4. దావా షెడ్యూల్ ఆస్తిని రెండు సమాన భాగములుగా విభజించుటకు మరియు కొలతలు సరిహద్దుల ద్వారా దక్షిణ భాగంలోని ఒక భాగమును తనకు కేటాయించవలెనని విభజన కోరుతూ పైన పేర్కొన్న దావాను ప్రతివాది దాఖలు చేసెను.మొత్తం దావా షెడ్యూల్ ఆస్థుల కొరకు, దాని స్వాధీనము కొరకు, పనులు జరుపుట మరియు నిర్వహించుట మరియు సాగు మరియు ఇతర వ్యయములను మినహాయించిన తరువాత ఆదాయమును జమ చేయుటకు ఒక మధ్యంతర రిసీవర్ నియామకము కొరకు, సి.పి.సి. సెక్షన్ 151తో చదవబడు ఆర్డర్ XL రూల్ 1 (ఎ) క్రింద, పైన పేర్కొన్న దావాలో అప్పీలు దారుడు

ఐ.ఎ.ను దాఖలు చేసెను.క్రింది కోర్టు, ఇరు పక్షముల వాదనలు వినిన తరువాత, 2003 సంవత్సరము నుండి, ఉత్తర్వు తేది వరకు, ఇరు కక్షిదారులు, ఆస్తులలోని తమ వాటాలను, మరియు అందులో వచ్చు ఫలసాయమును అనుభవించుచున్నా రను పరిశీలనతో అప్పీలుకు వచ్చిన ఉత్తర్వు ద్వారా ఐ.ఎ.ను కొట్టి వేసినది. 13 సంవత్సరములకు పైగా ఫలసాయము పొందుటకు అతను అనుమతించబడినప్పుడు, రిసీవరు నియామకమునకు చెప్పబడిన ఐ.ఎ.ను వేయుటకు గల కారణమును అప్పీలుదారుడు సరిగా వివరించ లేకపోయేనని కూడా పరిశీలించబడినది.వారి యొక్క తండ్రి– నుండి, విజయవాడ గ్రామీణ ప్రాంతము, రాజ రాజేశ్వర పేట వద్ద ఎకరం.3.11 సెంట్లు భూమిని వారు వార సత్వముగా పొందినట్లు; వారు సమిష్టిగా అట్టి ఆస్థిని 2003 సంవత్సరములో అమ్మినట్లు, విక్రయించగా వచ్చిన దానితో దావా షెడ్యూల్ ఆస్థిని కొనుగోలు చేసినట్లు, మరియు ప్రతివాది, సమిష్ట ఆస్తుల బాగోగులు మరియు నిర్వహణ చూసుకుంటునట్లు మరియు సమిష్టి నిధులతో భూములను అభివృద్ధి చేసుకుంటూ, వారు సమిష్టిగా అనుభవించుచున్నట్లు, ఇతర విషయములతో పాటుగా, పేర్కొన్న ఐఎలో *బలపర్చుటకు వేసిన* ప్రమాణ పత్రములో అప్పీలు దారుదు పేర్కొనెను.

అందులోని పేరా 7లో, తాను ప్రతివాదిని 2014 మరియు 2015 మరియు 2016 సంవత్సరములకు జమా ఖర్చుల చూపవలెనని కోరెననియు,మరియు కక్ష పెట్టుకుని, దావా వేయుట ద్వారా మరియు పత్రములను తన వద్దనే పెట్టుకుని, ప్రతివాది వ్యాజ్యమున్ని అశ్రయించేనని ఆయన పేర్కొనెను.నిరుపయోగపర్చబడిన మరియు దుర్వినియోగం వలన అవిభాజ్య ఆస్తులకు చాలా ప్రమాదమున్నదని భావిస్తునట్లు, మరియు ఆస్తిలో తన వాటాను అనుభవించుట నుండి, తాను ప్రతివాది మరియు అతని అనుచరులు నుండి అడ్డుకొనబడుచున్నాననియు ఆయన కొనసాగించుచూ పేర్కొనెను.

5. సి.పి.సి., ఆర్డర్ XL, రూల్ (1) క్రింద, డిక్రీకి ముందు గాని లేక తరువాత గాని, ఏ ఆస్తికి సంబంధించైనా రిసీవరును నియమించే, అధికారం కోర్టుకు ఉంది.కానీ, రిసీవరును నియమించుటకు ముందు, నష్టము కలుగు లేక నిరుపయోగము జరుగు ప్రమాదంలో ఆస్థి ఉన్నదని తప్పని సరిగా కోర్టు సంతృప్తి చెందవల్సియుండును.ఆస్థికి నష్టము కలుగునని లేక ఆదాయము దుర్వినియోగ పర్చబడునను, సాక్ష్యము ద్వారా నిరూపించకుండా, కేవలం వట్టి ఆరోపణలు ఒక రిసీవర్ ను నియమించుటకు సరిపోదు.ప్రతివాది, వ్యర్థమైన చర్యలకు

పొల్పడుతున్నట్లుగా నిరూపించుటకు ఏవిధమైన సాక్ష్యమును అప్పీలుదారుడు ప్రవేశపెట్టలేదు.కేసులోని ఈ వాస్తవములలో, తాత్కాలిక రిసీవర్ నియమకమునకు అప్పీలుదారుడు వేసిన ఐ.ఏ.ను క్రింది కోర్టు సరిగానే కొట్టివేసినది.అందువల్ల, కింది కోర్టు ఉత్తర్వులలో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు.

4. తదనుసారంగా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయడమైనది.

7. సి.ఏం.ఏ.కొట్టి వేయబడిన క్రమంలో, మధ్యంతర ఉపశమనం కొరకు అప్పీలు దారుడు వేసిన సి.ఏం.ఏ. మరియు సి.ఎం.ఏ. ఏం.పి.నెం.894/2016 నిష్ఫలమైనదిగా కొట్టి వేయబడినది.

**సి.వి.నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి**

**జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి**

**సెప్టెంబర్ 02,2016**